## గురుకుల పాఠశాలల్లో వసతులపై ఎమ్మెల్యే సమీక్ష



చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 16 : జగిత్యాల నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో వసతులపై ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు.శుక్రవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్ల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామాగ్రి పంపిణీపై ఆరా తీశారు. సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తేవాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి కె.వై. ప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నరేష్, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు పాల్గొన్నారు.


17వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం అక్టోబర్ 17 2026 పేజీలు 8


## అర్బన్ హౌసింగ్ కాలనీలో

# అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 16:** జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశంతో రూ. 2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజల్లో ఇప్పటివరకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకొని పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కాలనీలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల వారికి ప్రార్థనా స్థలాలు ఏర్పాటు చేసే అంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ సోదరులకు దేవాలయం, ముస్లింలకు మసీదు, క్రైస్తవులకు చర్చి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీలో సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిష్కారానికి మొబైల్ టవర్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలో నివసించే ప్రజలకు రవాణా -2లో

## పుష్కరాల పనులు

# నాణ్యతతో సకాలంలో పూర్తిచేయాలి

- కోటిలింగాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి
- పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, అక్టోబర్ 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కోటిలింగాలలో జరుగుతున్న గోదావరి పుష్కరాల అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆయన శుక్రవారం ఆలయ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. 2027లో గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇప్పటివరకు మొదలుకాని పనులను వెంటనే ప్రారంభం చేయాలని కోరారు. అభివృద్ధి పనుల్లోనాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ నిర్మాణ పనులను అందరి సమన్వయంతో వేగవంతం చేయాలన్నారు.పుష్కరాలలోపు కోటిలింగాల గోదావరితీర ప్రాంతాన్ని అన్ని శాఖల అధికారులు తమ పనులు పూర్తిచేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రహదారుల విస్తరణ పనులు వెంటనే చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ తహసీల్దార్ శేఖర్, ఎంపీడీఓ వెంకట ప్రసాద్, ఎంపీఓ కృపాకర్, సర్పంచ్ పర్ర కోటయ్య, దేవాదాయ శాఖ ఈ ఈ రాజేష్, ఇరిగేషన్ ఏ ఈ ప్రవీణ్, ఈఓ కాంతారెడ్డి, ఆలయ ఛైర్మన్ రమేష్,వివిధశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి

- ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు వరి వేయవద్దు
- ఉపాధి పనులు ప్రణాళిక ప్రకారం చేయాలి
- తెలంగాణ జలసిరి పనులు ముమ్మరంగా పూర్తి చేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్



**చురకలు, విలేఖరి,రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 16 :** ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపకల్పన పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, భూగర్భ జల శాఖ, ఎన్ పీ డీ సీ ఎల్, మిషన్ భగీరథ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి తదితర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు క్రమంగా తగ్గడం.. భూగర్భ జలాలు రాను రాను తగ్గుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. వ్యవసాయ అధికారులు సూచన మేరకు రైతులు వరి వేయవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికార సూచనల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు కూరగాయలు, పప్పు దినుసులు, ఆయిల్ ఫామ్ తదితర పంటల సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు మండలాల వారీగా నీటి వనరుల లభ్యత ఆధారంగా పంటలు సాగు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ జలసిరి కింద బోర్ వెల్ రీఛార్జి గుంతలు, పామ్ పాండ్, మ్యాజిక్ సోక్ పిట్ తదితర పనులను లక్ష్యం మేరకు -2లో

## డ్రైనేజీ సమస్యపై ఎంపీఓ పరిశీలన



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో రెండు ఇళ్ల మధ్య నెలకొన్న డ్రైనేజీ సమస్యపై ఇబ్రహీంపట్నం ఎంపీఓ రామకృష్ణ రాజు శుక్రవారం డ్రైనేజీకి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు, గ్రామ ప్రజలకు తగిన సూచనలు చేశారు. డ్రైనేజీ సమస్య కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా, నీరు సక్రమంగా వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశీరెడ్డి భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరిత పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదు

**-ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 16 :** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌పై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. అధికారం చేపట్టిన సమయంలో పదవిని అడ్డుపెట్టుకుని భూములు, ఆస్తులు, హోటళ్లకు సంబంధించిన వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై కేటీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ అధికారంలో ఉన్న కాలంలో 'డెక్కన్ సెరాయ్' వంటి హోటళ్లు, భూములు మరియు ఇతర ఆస్తులకు సంబంధించి అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు వస్తున్నాయని ఎంపీ పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత వివరాలను ప్రజల ముందు ఉంచి స్పష్టత ఇవ్వాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు, యువతకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగలేదని ఎంపీ విమర్శించారు. రాష్ట్రంపై భారీగా అప్పుల భారం పెరిగిందని, ప్రజల భవిష్యత్తు కంటే స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని వంశీకృష్ణ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, పాలనలో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు."తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారనే ఆరోపణలకు కేటీఆర్ సమాధానం చెప్పాలి. ప్రజల పట్ల నిజమైన బాధ్యత ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజల తీర్పును కోరాలి" అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు.కేటీఆర్ వ్యవహారశైలిపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని, వాటికి సమాధానాలు చెప్పకుండా రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఎంపీ సూచించారు.

## ఈత చెట్టు పై నుండి పడి మృతి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 16 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన గున్నాల ఎల్లయ్యగౌడ్ (60) అనే గీతా కార్మికుడు సాయంత్రం ఐదుగంటల ప్రాంతంలో ఈత చెట్టుపై నుండి జారిపోడి శుక్రవారం మరణించాడు.గున్నాల ఎల్లయ్య గౌడు ప్రతి రోజులాగా ఈత చెట్టు పైకి ఎక్కి కల్లు గీస్తుండగా శుక్రవారం ప్రమాదవశత్తు జారీ కిందపడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా అతన్ని వెంటనే తోటి గీతా కార్మికులు సిరిసిల్ల జిల్లా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ఆయనను డాక్టర్లు పరీక్షించి మరణించినట్లు ధృవీకరించారు.అతనికి భార్య మాధవి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.పదిర గౌడసంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఈ విషయాన్ని ఎల్లారెడ్డిపేట సీఐ ఓ వెంకటేష్ కు ఎస్ఐ రమేష్ గౌడు కు ఎక్సైజ్ సీఐ రేండ్ల విజయేందర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.

# కాత్యాయిని దేవిగా శారదామాత

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామ లింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా శుక్ర వారం శ్రీశారదా మాత "కాత్యాయని మాత రూపధారి దారిణియై అవతరించి పూజలు అందుకున్నది.దుర్గామాత షష్ఠమ స్వరూపం కాత్యాయని మాతగా ప్రసిద్ధి గాంచింది. కతుడనే మహర్షి పుత్రుని పేరు కాత్యుడు. కాత్య మహర్షి గోత్రజుడే విశ్వ విఖ్యాతుడైన కాత్యాయన మహర్షి. ఈ మ హర్షి పరాంబను ఉపాసిస్తూ అనేక సంవత్సరాలు కఠోర తపస్సు ఆచరించి, పరమేశ్వరి తన సద నంలో పుత్రిగా ఆవిర్భవించాలని అభిల షించాడు. ఆయన కోరిక నెరవేరింది. మహిషాసురుని అత్యాచారాలతో తల్లడిల్లిన భూభారాన్ని, దూరం, చేయాలని త్రిమూర్తులు తమ తమ తేజోంశాలను అర్పించి, మహిషాసుర వినాశనార్థం ఓ దేవిని ప్రభవింప చేశారు. సర్వ ప్రథమంగా కాత్యాయన మహర్షి ఆ దేవిని ఆరాధించడం వల్ల 'కాత్యాయని'గా నామాంకిత అయింది. కాత్యాయనీ దేవి ఫలదాయిని. శ్రీకృష్ణ



భగవానుని భర్తగా పొందడానికి వ్రజ గోపికలు యమునా తీరంలో ఈ దేవినే ఆరాధించారు. వ్రజ మండలంలో అధిష్ఠాత్రీదేవి రూపంలో ప్రతిష్ఠితయై భవ్య దివ్యంగా ఉంటుందీ దేవి. స్వర్ణసమ వర్ణంతో, చతుర్భుజాలతో ఉంటుంది. ఈమె దక్షిణ హస్తం పైన ఉన్నది. అభయ హస్త ముద్రలోనూ క్రింది చేయి వరముద్రలో, ఎడమ చేయిలో ఖడ్గం, క్రింది హస్తంలో పద్మమూ రాజిల్లుతుంటాయి.

**ఆరవ దిన ప్రత్యేకత**

నవరాత్రులలో ఆరవ దినానికి ప్రత్యేకత ఉంది. ఆరవ దినాన సాధకుని మనస్సు, యోగా సాధనలో అత్యంత మహత్వ పూర్ణమైన ఆజ్ఞాచక్రంలో లయమై ఉండి, సాధకుడు తన సర్వస్వాన్ని కాత్యాయని దేవి చరణ కమలా లలో అర్పిస్తాడు. తద్వారా ఆత్మ సమర్పణ చేసే సాధకునికి ఆ తల్లి దివ్య దర్శనం సహజంగా లభిస్తుంది. తత్ఫలితంగా అత్యంత సులువుగా ధర్మార్థ కామ మోక్షాలనే చతుర్విధ పురుషార్థ ఫలాలు ప్రాప్తిస్తాయి. రోగ, శోక, సంతాప, భయాదులన్నీ నాశనమై పోతాయి. దేవిని ఉపాసించే వారంతా దేవి సన్నిధిలో ఉంటూ పరమ పదాధికారులు అవుతారు.

**మాతృమూర్తికి ప్రత్యేక పూజలు**

శారదా దేవి మందిరాన వేద పండితులు, ఋత్విజు లచే మహా సంకల్పము, పుణ్యాహ, కలశ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహ వాచనము, ఋత్విక్ వరణం, అఖండ దీప స్థాపన, నవగ్రహ, వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురారోపణ, మాతృక, సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి. ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి 'చతుషష్టి పూజ, శ్రీ చక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణలు జరిగినవి. కన్యకా సువాసిని పూజలు జరిగినవి. ఈ రోజు అమ్మ వారు కాత్యాయని రూపంలో ఆకుపచ్చ రంగు వస్త్ర ధారణలో దర్శనం ఇచ్చారు.

**దేవస్థానం ఇఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో,**

వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ, ఓంకార్ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, శ్రీ బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, ఋత్విక్కులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, ద్యావళ్ళ సాయి, బలరాం కృష్ణ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.అలాగే శ్రీనర్సిదేశ్వర మందిరంలో ప్రతిష్టిత దుర్గామాతకు వేదవిదుల ఆధ్వర్యంలో, చండీ పారాయణం, చతుషష్టి పూజలు నిర్వహించగా, అశేష భక్తజనం పాల్గొన్నారు. టిటిడి కల్యాణ మండపంలో పూజలు గావించారు. దుర్గ గాయత్రి దేవాలయం, తిమ్మాపూర్ లో ప్రతిష్ఠిత దుర్గాదేవికి ప్రత్యేక పూజలు గావించారు.

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కూలీలకు వీబీజీ రామ్‌జీ కింద నిర్దేశిత లక్ష్యం మేరకు ఉపాధి పనులు చేయించాలని స్పష్టం చేశారు.మిషన్ భగీరథ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని,యంత్రాలు ఇతర ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని ఆయా మునిసి పాలిటీలు,గ్రామపంచాయతీలకు అవసరమైన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.నీటి వృథాను అరికట్టాలని సూచించారు. అన్ని నల్లాలకు ఆన్ ఆఫ్ స్విచ్లు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆయా మున్సిపాలిటీల, గ్రామపంచాయతీ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. భూగర్భ జల శాఖ అధికారులు జలాల లభ్యత, నీటి మట్టాలపై రైతులు, ప్రజలకు అవగా హన కల్పించాలని సూచించారు.ఎన్ పీడీసీఎల్ అధికారులు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాలకు అవసరమైన గడ్డి, నీటి తొట్టిల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామ పంచాయతీల్లో నీటి తొట్టెల నిర్వహణ, మరమ్మత్తు, నీటిని నింపడం అంశాలను జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గడ్డి పెంపకానికి కావలసిన అన్ని విత్తనాలు ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితులు, భవిష్యత్తు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ తో సిద్ధంగా ఉండాలని, వైద్యం, మందులు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ముఖ్య ప్రణాళిక అధికారి సంపత్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, జిల్లా వైద్య అధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, డీటీఓ వీర భద్రయ్య, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, భూగర్భ జల,మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ హౌసింగ్ కాలనీలో...

**మొదటి పేజీ తరువాయి...** సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ తదితర మౌలిక సదుపాయాలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాలను కూడా దశలవారీగా కల్పిస్తామని చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు రూ.2.77 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం బస్సు సర్వీసును ప్రారంభించడం ద్వారా కాలనీ వాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గృహజ్యోతి పథకం కింద అర్హత ఉన్నప్పటికీ ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని కుటుంబాలు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ వంటి సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటూ, కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, విద్యుత్ శాఖ అధికారులు, హౌసింగ్ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయంలో వార్షిక శుక్రవారోత్సవాల ప్రారంభం

## -కలియుగ దైవానికి మహా క్షీరాభిషేకం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి దేవస్థానంలోని ప్రధానాలయమైన శ్రీవేంకటేశ్వర ఆలయంలో వార్షిక శుక్రవారోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభ మైంది. శ్రీ మహావిష్ణువు దుష్టశిక్షణ, శిష్టరక్షణకై ఎత్తిన ప్రతి అవతారంలోనూ శ్రీహరివెంట శ్రీదేవి ఆదర్శ సతిగా అవతారాలు దాల్చింది. అందుకే శ్రీమహావిష్ణువు తన వక్షస్థలంలో శ్రీదేవికి శాశ్వత నివాస స్థానాన్ని కల్పించి ఇతోధిక ప్రేమాభిమానాలను చాటి చెప్పారు. "క్షీరోద సంభవాం"... పాలసము ద్రంలో జన్మించిన లక్ష్మీదేవి ప్రీతిపాత్రుడై క్షీరాబ్ధిపై శయనించిన వైకుంఠ వాసునికి లక్ష్మీదేవి జన్మస్థాన మైన క్షీరమంటే అత్యంత ఇష్టము. అందుకే మహావిష్ణువు క్షీరాభిషేకానికి సంతుష్టుడై,సకల కోర్కెలు నెర వేరుస్తాడని ప్రతీతి."కృతేతు నారసింహోభూత్ త్రేతాయం





రఘునందన.., ద్వాపరే వాసుదేవశ్చ కలౌ వేంకట నాయకః" కృతయుగంలో శ్రీనృసింహునిగా,త్రేతాయుగంలో శ్రీరామునిగా,ద్వాపర యుగంలో శ్రీకృష్ణునిగా,కలియుగంలో శ్రీవేంకట నాయకునిగా అవతరించాడు శ్రీమహావిష్ణువు. శ్రీయాధ్య స్థిత వక్షసం.... లక్ష్మీదేవి నివాస స్థానమైన వక్షము గల శ్రీవేంకటేశ్వరునికి, భృగవారే హరే ప్రియం...లక్ష్మీవారమైన శుక్రవారం నాడు క్షీరాభిషేకం సర్వ శ్రేష్టం మరియు స్వామి వారికి ప్రీతిపాత్రం.తనకి ష్టమైన దానిని సమర్పించేవారికి ఇష్టమైనవి ఇచ్చే వరదుడు అయిన శ్రీవేంకటేశ్వరుని శు క్రవారోత్సవ సందర్భంగా నిర్వహించే క్షీరాభిషేకం విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నది. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ వేంకటేశ్వర ఆల యంలో ఏడాదిపాటు ప్రతి శు క్రవారం నిర్వహించ నున్న ప్రత్యేక కార్యక్రమాన్నీ శుక్రవారం,విధివిధాన, వేదోక్త పద్ధతిలో ప్రారంభించారు. అలాగే ఏడాది పాటు ప్రతి శుక్రవారం మహా క్షీరాభిషేకం,అనంతరం నిర్వహించనున్న శ్రీలక్ష్మీ హటరీమ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ప్రారంభించారు.శుక్రవారం ఉదయం 7గంటలనుండి 11గంటల వరకూ మహా క్షీరాభిషేకం సందర్భంగా కలియుగ దైవమైన వేంకటేశ్వరుని మూల విరాట్టును ముందుగా పాలతో అభిషేకించి,ఒక సంవత్సరం పాటు ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రారంభ కార్యక్రమం దేవస్థానం ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశశర్మ ఆచార్యత్వంలో ఆలయ అర్చకులు విధివిధానంగా నిర్వహించారు. దేవస్థానం ఇఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వేదపారాయణ దారులు బొజ్జ రమేష్‌శర్మ,ఓంకార్ శర్మ,పాలెపు ప్రవీణ్‌శర్మ,ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్యఅర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు,అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, శ్రీ బొజ్జ సంపత్ కుమార్,బొజ్జ రాజగోపాల్ శర్మ, ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, బలరాం, కృష్ణ, ద్యావళ్ళ సాయి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సరస్వతీ మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు

## -అమ్మవారికి బోనాలు, కుంకుమ పూజలు
## -పలుచోట్ల అన్నప్రసాద వితరణ,ప్రత్యేక పూజలు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి,బర్దిపూర్,ములరాంపూర్, గోదూర్,తిమ్మాపూర్,ఇబ్రహీంపట్నం, డబ్బా,యామాపూర్,ఎర్దండి,ఫకీర్ కొండాపూర్,వర్షకొండ,అమ్మకపేట, కోమటికొండాపూర్,కేశాపూర్,కోజన్ కొత్తూరు గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగు తున్నాయి.ఉత్సవాల్లో భాగంగా శు



క్రవారం అమ్మవారు సరస్వతీ మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు .ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అమ్మవారికి బోనాలు సమర్పించి, కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పలుచోట్ల అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు.

**బోనాలు సమర్పించి మొక్కులు...**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అమ్మవారి మండపాల వద్ద మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన సరస్వతీ మాతను దర్శించుకుని భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు.

**కుంకుమార్చనతో ఆధ్యాత్మిక సందడి....**

మండపంలో మహిళా భక్తులు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.అమ్మవారికి పుష్పా లంకరణ చేసి, దీపారాధనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించు కుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**పలుచోట్ల అన్నప్రసాద వితరణ...**

నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పలు గ్రామాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.పూజలు, దీపారాధనలు, భక్తిగీతాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహానికి ఘనమైన గౌరవం

## -కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూంకు మొమిన్‌పురా ఫ్రెండ్స్ సత్కారం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్, 16 :** కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ ఖయ్యూం నియమితులైన సందర్భంగా మొమిన్‌పురా నాలుగో వార్డుకు చెందిన మొమిన్‌పురా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. చిన్ననాటి స్నేహానికి గుర్తుగా నిర్వహించిన ఈ ఆత్మీయ



కార్యక్రమంలో అబ్దుల్ ఖయ్యూంకు శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ అబ్దుల్ ఖయ్యూం నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల సంక్షేమం, పట్టణ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. యువత అభ్యున్నతికి తోడ్పడటంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖలీల్, పాషా, అబ్రార్, నజీమ్, అజ్గర్, మన్నన్, కలీం, బాబర్, ఖదీర్ భాయ్, జిషాన్, ఆసిఫ్, ఫహద్, ఆదిల్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

## -వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కోరిన జిల్లా డిసిసి మైనార్టీ చైర్మన్ నయీం

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, అక్టోబర్ 16 :** జగిత్యాల జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎం.ఏ. నయీమ్, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీని కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో చైర్మన్ ను కలిసిన నయీమ్, జిల్లాలో వక్ఫ్ భూముల స్థితిగతులను వివరించారు. ఆస్తులు అక్రమ ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణ పెంచాలని, ఆక్రమణలకు గురైన వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా డిసిసి మైనార్టీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నయీమ్ ను వక్ఫ్ బోర్డు చైర్మన్ శాలువాతో సన్మానించి అభినందించారు. జిల్లాలో మైనారిటీలను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చినట్లు నయీమ్ తెలిపారు.



# భూ రీ-సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ప్రసూనాంబ



**చురకలు ప్రతినిధి కోరుట్ల అక్టోబర్,16 :** ధర్మారం గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ప్రసూనాంబ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి విచ్చేసిన ఆమెకు గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను అడిషనల్ కలెక్టర్ పరిశీలించి, సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి,ఎమ్మార్వో కృష్ణ చైతన్య, సర్వేయర్లు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థికి సహాయం



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 16 :** నిరుపేద విద్యార్థి ఎంబిబిఎస్ చదువుకు ఎస్పిఎఫ్ ట్రస్ట్ అండగా నిలిచింది. జగిత్యాల పట్టణానికి చెందిన భోగ విష్ణువర్ధన్ కు నీట్ లో ఆదిలాబాద్ రిమ్స్ లో ఎంబిబిఎస్ సీటు సాధించగా, తండ్రి ఆటో డ్రైవర్ కావడంతో ఫీజు కట్టలేని పరిస్థితిపై పత్రికల్లో కథనాలు వచ్చాయి. దీనిపై స్పందించిన సివిల్ సప్లైస్ డైరెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, తన మిత్ర బృందంతో నడుపుతున్న శ్యామ్ ప్రసాద్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయం అందించారు. శుక్రవారం ట్రస్ట్ కన్వీనర్ గోనె శ్రీనివాస్, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గుగ్గిళ్ల సత్యం, బట్టు హరికృష్ణ తదితరులు జగిత్యాలకు వెళ్లి జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ చేతుల మీదుగా విద్యార్థికి రూ.25 వేలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంచి డాక్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. సహాయం అందించిన ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

## ఎమ్మెల్యే సంజయ్ కృషితో నిధుల మంజూరు

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,అక్టోబర్ 16 :** మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్,చెర్లకొండాపూర్ గ్రామాల అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కృషితో నిధులు మంజూరవ్వగా,పెద్దాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలు, చెర్లకొండాపూర్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరయ్యాయి.ఇటీవల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కలిసి పెద్దాపూర్, చెర్లకొండాపూర్ గ్రామాల్లో నెలకొన్న మౌలికవసతుల అవసరాలను వివరించారు. చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పెద్దాపూర్‌లో అంగన్‌వాడీ భవనం,విద్యార్థులకు పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చెర్లకొండాపూర్ పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరాగా,ఎమ్మెల్యే సంజయ్ విజ్ఞప్తి మేరకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలను పరిశీలించి,రెండు అభివృద్ధి పనులకు కలిపి రూ.17లక్షల నిధులు మంజూరు చేశారు.దీంతో ఆయా గ్రామాల ప్రజలు,విద్యార్థులు, చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధుల కేసుల్లో నోటీసులు

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 16 :** వృద్ధ తల్లి దండ్రులను పోషించకుండా నిరాధరణకు గురి చేస్తున్న ఫిర్యాదులపై విచారణకు జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద నోటీసులు జారీ చేసినట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లి దండ్రుల సమాచారం కోసం తెలిపారు. ధర్మపురి మండల కేంద్రం లోని చాడ కిషన్, గుండి శశికళ, కొడిమ్యాల మండలం ఆరెపెల్లి గ్రామానికి చెందిన గాదె మల్లేశం,జగిత్యాల రూరల్ మండలం కన్నా పూర్ కు చెందిన ఎదురుగట్ల లచ్చవ్వ, జగిత్యాల పట్టణముకు చెందిన బెజ్జారపు బ్రహ్మయ్య,గాలిపెల్లి మల్లవ్వ ల కేసుల విచారణ నేడు 17అక్టోబర్ 2026 న జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయం లోని ట్రిబ్యునల్ కోర్టు లో హాజరు కావాలని ట్రిబ్యునల్ చైర్మన్ ఆ నోటీసులు జారీ చేసినట్లు వృద్ధ తల్లి దండ్రుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

## పిఆర్టీయు రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరికి చోటు





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 16 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూర్ జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నిమ్మ రవికి పి ఆర్టీయు రాష్ట్ర కార్యదర్శిగా ఎంపీపీఎస్ పడకల్ ఎస్జీటి మామిడి సంతోష్ కు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా చోటు లభించింది.ఈనెల 15,16న నల్గొండ జిల్లాలో జరిగిన పిఆర్టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో వీరిని ఎన్నుకొన్నట్లు తెలిపారు.జీఓ 25సవరణ,జీఓ190అమలు పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దు, సర్వీస్ రూల్స్ ఈహెచ్ ఎస్ అమలు వంటి అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిందనివీటిపై రాష్ట్ర సంఘం పోరాటం చేయ నున్నట్లు తెలిపారు. నూతన రాష్ట్ర అధ్యక్షులుగాబిక్షంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు సూదన్ రెడ్డి తోపాటు తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులకు, ప్రాథమిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సంఘం చేపట్టే కార్యకమాల్లో పాల్గొంటూ, సంఘ అభివృద్ధికి ఉపాధ్యా యుల సంక్షేమానికి పాటుపడ తామన్నారు. నూతనంగా ఎన్నికైన వారికి పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## కొనసాగుతున్న దుర్గా దేవి శరన్నవరాత్రి వేడుకలు

**-సామూహిక కుంకుమార్చనలు, బోనాలు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 16 :** మండలంలోని అన్ని గ్రామాల్లో దుర్గా దేవి శరన్నవరాత్రి వేడుకలు దుర్గ దేవి కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు తదితర కార్యక్రమాలను చేపట్టారు. కాగా మండలంలోని రత్నాపూర్, కుస్తాపూర్ గ్రామాల్లో దుర్గ దేవి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ గొండా రాజేందర్, కుస్తాపూర్ ఉప సర్పంచ్ సరికేల మహిపాల్, దుర్గామాత కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించింది

**-కాంగ్రెస్ సర్కార్ కాకుండా సర్కస్ నడుపుతున్నట్లుంది**
**-మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి**



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 16 :** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పరిపాలనపై ఎలాంటి అవగాహన లేకుండా, కేవలం సొంత లాభం కోసమే సీఎం,మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాలన సాగిస్తున్నారని ఆరోపించారు.శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పదేళ్లలో అద్భుతమైన అభివృద్ధి సాధిస్తే,కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేకపోవడం వల్లే ప్రతి రంగంలోనూ రాష్ట్రం విఫలమైందన్నారు.కేసీఆర్ కాలంలో ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకుంటే, నేడు గోదావరి నీటిని ఆంధ్ర ప్రాంతానికి వదిలిపెట్టడం, కృష్ణా నదిలో జురాల ప్రాజెక్ట్ నుండి నీరు వృథాగా వెళ్ళిపోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఒక్క ఎకరానికి కూడా సరిగా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు.గతంలో కేసీఆర్ రెండు పంటలకూ రైతుబంధు ఇస్తే, నేడు రేవంత్ రెడ్డి కనీసం రెండో పంట వేయొద్దనే దుస్థితి తీసుకు వచ్చారని విమర్శించారు.పాలమూరు-రంగారెడ్డి నార్లాపూర్ పంప్‌హౌస్‌లను 75 రోజుల ముందే ఆన్ చేసి ఉంటే ఆ ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉండేవని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు.గోదావరి పరివాహక ప్రాంతాలలో కరువు కనిపిస్తోందని,కేసీఆర్ పై కోపంతో సీఎం గోదావరి జలాలను వాడుకోకపోవడమే దీనికి కారణమన్నారు.హరీష్ రావు పదే పదే ఒత్తిడి చేయడం వల్లే దేవాదాయ పంపులను ప్రారంభించారని, కాళేశ్వరం పని చేయదంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కేసీఆర్ హయాంలో పొలాలకు నీళ్లు ఇచ్చే అద్భుత వ్యవస్థ ఉండేదని, 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చారని గుర్తుచేశారు.కానీ ప్రస్తుతం రోజూ 5-6 గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తుండటంతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోయి, వర్షాకాలపు పంట కూడా చేతికి అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఏ ఒక్క రిజర్వాయర్ లోనూ ఫుల్ లెవల్ నీరు లేదని, నీటి నిర్వహణలోపం వల్ల తీవ్రమైన తాగునీటి,సాగునీటి ఎద్దడి తలెత్తిందన్నారు.చివరి పంట దశకు వచ్చినా కాల్వలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను అధికారుల చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోయే వరకు రైతుల, ప్రజల కష్టాలు తీరవని, రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణకు కరువు దాపురించిందని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, సీనియర్ నాయకులు సంగి శేఖర్, చిలువేరి శ్యామ్ సుందర్,చిర్నేని నర్సయ్య, గడ్డం మహిపాల్ రెడ్డి, అనంతుల లక్ష్మణ్, మొలుగూరి రాజన్న, నక్క రాజేందర్, స్తంభంకాడి మహేష్, గందె శ్రీనివాస్,దోమకొండ తిరుపతి, చీపిరిశెట్టి రాజన్న, మామిడి శ్రీనివాస్, బొజ్జ రాజేందర్,అక్కనపెల్లి సురేందర్, జంగిలి మధుకర్, దుర్గం రవీందర్, కళ్లెం రిషిరెడ్డి, మోలుగూరి ప్రశాంత్, మూటపెల్లి లడ్డు,బొజ్జ మహేష్, అనంతుల సాయి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల అక్రమాలపై విజిలెన్స్ అధికారుల విచారణ



**చురకలు విలేకరి,మెట్ పల్లి రూరల్, అక్టోబర్ 16 :** చెట్లను నరికి అటవీ భూములను ఆక్రమించడం చట్టావిరుద్ధమని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని డిఫ్ఓ శివయ్య హెచ్చరించారు.మెట్ పల్లి మండల రంగారావుపేట్ పరిధిలోని అటవీ భూములు అక్రమాలకు గురైతున్నాయానే వచ్చిన పిర్యాదుల మేరకు శుక్రవారం ఫారెస్ట్ స్టేట్ విజిలెన్స్ డిఫ్ఓ శివయ్య ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు అక్రమాలకు గురైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.డిఎఫ్ఓ శివయ్య మాట్లాడుతూ అక్రమాలకు బాధ్యులుగా తెలిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రస్తుత ఎల్ ని నో ప్రభావం దృష్టిలో ఉంచుకోని చెట్లను నరుకుతూ భూములను ఆక్ర మించడం సరైందికాదని హెచ్చరించారు .భూముల అక్రమణలో క్రింది నుంచి పై స్థాయి వరకు ఏ అధికారుల ప్రమయం ఉన్నట్టు తేలినా వారిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలి పారు.అటవీ భూములను సంరక్షించే దుకై ప్రతిఒక్కరు చెట్లను నట్టుతూ అటవీని కాపాడాలని కోరారు.

# పెన్షన్ బిక్ష కాదు.. ఉద్యోగి హక్కు...

**-జేపి వ్యాఖ్యలపై టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 16 :** లోక్ సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ల ఆర్థిక భద్రతపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అసోసియేషన్ కా ర్యాలయంలో జయప్రకాశ్ నారాయణ వ్యాఖ్యలపై ఉద్యోగ, పెన్షనర్ల ఆగ్రహం పై జరిగిన జిల్లా స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య పిలుపు మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఐ ఏ ఎస్ అధికారిగా, శాసనసభ్యులుగా పని చేసిన ఆయన క్షేత్ర స్థాయిలో 30ఏళ్ల కు పైగా ప్రభుత్వంకు, ప్రజలకు సేవలందించిన పెన్షనర్లకు ఇచ్చే పెన్షన్ వలన ఆర్థిక అత్యవసర పరిస్థితి వస్తుందనడం సరి కాదన్నారు.ఉద్యోగి వృద్ధాప్యంలో గౌరవ ప్రదంగా జీవించేందుకు పొందే సామాజిక భద్రతే పెన్షన్ అని, అది ఎవరో వేసే బిక్ష కాదని తేల్చి చెప్పారు.ప్రజా ప్రతినిధుల పెన్షన్లు ఇతర ఖర్చులపై ప్రశ్నించని వారు ఉద్యోగుల పెన్షన్లపైనే భారమంటూ మాట్లాడడం ద్వంద నీతికి నిదర్శనమన్నారు. తెలంగాణ లో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బకాయిలు, పెండింగ్ డి ఏ లు, పీ అర్సీ వంటి సమస్యల్తో స తమతమవుతున్న ఉద్యోగులను, పెన్షనర్లకు అండగా నిలువాల్సింది పోయి, ప్రజలకు, ఉద్యోగుల మధ్య విబేధాలు సృష్టించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఉద్యోగుల, పెన్షనర్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే యత్నాలను సహించేది లేదని జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో టి పి సి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ప్రకాష్ రావు,ఎం.డి. యాకూబ్, ఎస్.జి.పి.ఏ.టి.జిల్లా అధ్యక్షులు పూసాల అశోక్‌రావు,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షులు కే.మురళి,జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి.రాజేశ్వర్ వివిధ మండలాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్

**-ఎస్ఐపై వచ్చిన ఆరోపణలపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 16 :** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ థర్డ్ డిగ్రీ చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్ ను ఏఆర్ హెడ్ క్వార్టర్స్ కి అటాచ్ చేయడం జరిగిందని, ఈవిషయానికి సంబంధించి విచారణ నిమిత్తం వేములవాడ డీఎస్పీ ని విచారణ అధికారిగా నియమించామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితె ఒక ప్రకటనలో తెలిపారు.గంభీరావుపేట ఎస్.ఐ శ్రీకాంత్ ని లక్ష్యంగా చేసుకొని అసత్య ప్రచారాలు చేస్తూ "ఎక్షం" పత్రికలో వరుస కథనాలు వచ్చిన నేపథ్యంలో పోతురి శేఖర్, రాతిపల్లి సంపత్ లపై గంబిరావుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం వారిని అరెస్టు చేసి తేదీ 13.10.2026 రోజున పోలీస్ స్టేషన్ లో థర్డ్ డిగ్రీ ప్రయోగించి రిమాండ్ కి తరలించారని గంబిరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ అధికారిగా వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు ను నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈనేపథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్‌ను తక్షణమే ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం జరిగిందని,విచారణ అధికారి సమర్పించే తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, విచారణలో ఏ అధికారి తప్పు చేసినట్లు తేలినా శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితె గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ థర్డ్ డిగ్రీ చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్ ను ఏఆర్ హెడ్ క్వార్టర్స్ కి అటాచ్ చేయడం జరిగిందని, ఈవిషయానికి సంబంధించి విచారణ నిమిత్తం వేములవాడ డీఎస్పీ ని విచారణ అధికారిగా నియమించామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితె ఒక ప్రకటనలో తెలిపారు.గంభీరావుపేట ఎస్.ఐ శ్రీకాంత్ ని లక్ష్యంగా చేసుకొని అసత్య ప్రచారాలు చేస్తూ "ఎక్షం" పత్రికలో వరుస కథనాలు వచ్చిన నేపథ్యంలో పోతురి శేఖర్, రాతిపల్లి సంపత్ లపై గంబిరావుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం వారిని అరెస్టు చేసి తేదీ 13.10.2026 రోజున పోలీస్ స్టేషన్ లో థర్డ్ డిగ్రీ ప్రయోగించి రిమాండ్ కి తరలించారని గంబిరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ అధికారిగా వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు ను నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈనేపథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్‌ను తక్షణమే ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం జరిగిందని,విచారణ అధికారి సమర్పించే తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, విచారణలో ఏ అధికారి తప్పు చేసినట్లు తేలినా శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై విచారణ జరపాలి

**-గంభీరావుపేట ఎస్ఐ, సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలి**
**-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 16 :** పత్రికలో వార్తా కథనాలు ప్రచురించిన జర్నలిస్టులను అదుపులోకి తీసుకుని థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి, తెలంగాణ మీడియం స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కుడుతాడి బాపురావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్‌రావు డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు సంపత్, ఎడిటర్ శేఖర్‌లను శుక్రవారం పరామర్శించి, ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ.. గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ వ్యవహారశైలిపై వరుస కథనాలు ప్రచురించినందుకు జర్నలిస్టులపై ప్రతీకార చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం, పోలీసుల అదుపులో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలు రావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ ఘటనపై సిరిసిల్ల జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు.

**స్వతంత్ర విచారణకు డిమాండ్...**

పోలీసుల అదుపులో ఉన్న సమయంలో మొబైల్ ఫోన్లు తీసుకోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఆలస్యంగా అందిందని బాధితులు పేర్కొన్నారన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎక్కడెక్కడ దాడులు జరిగాయి? ఎవరు బాధ్యులు? ఎవరి ఆదేశాలతో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి? అనే అంశాలపై స్వతంత్రంగా విచారణ జరపాలని బాపురావు, గాదె కరుణాకర్‌రావు డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థలో ఇలాంటి ఆరోపణలకు తావుండకూడదని, గంభీరావుపేట ఎస్ఐతో పాటు బాధ్యులైన పోలీసులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత జర్నలిస్టులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల జర్నలిస్టులకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు నరేష్, శంకర్, సురేష్ తదితరులు ఉన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన బాసర క్షేత్రం

**-భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్, 16 :** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా నిర్వహిస్తున్న మహా అక్షరాభ్యాస కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మల్ జిల్లా పోలీసు శాఖ సుమారు 200 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. జిల్లా ఎస్పీ జానకి షర్మిల అమ్మవారిని దర్శించుకున్న అనంతరం పోలీసు అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. గోదావరి ఘాట్లు,అక్షరాభ్యాస మండపాలు,క్యూలైన్లు, ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, చిన్నారులు ,మహిళలు,వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గోదావరిలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లోకి భక్తులు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందికి సహకరించి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకోవాలని నిర్మల్ జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## ఏఎంసీ డైరెక్టర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 16 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ ఏఎంసీ డైరెక్టర్‌గా నియమితులైన రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్‌ను కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్‌రెడ్డి శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గంట కార్తీక్ గౌడ్‌లు లక్ష్మన్ను అభినందించారు.

## 31ఎల్ కాల్వకు సాగునీరు అందించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 16 :** కమాన్‌పూర్ మండలంలోని 31 ఎల్. కాల్వకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలి అని రైతు సంఘం నాయకుడు కంటిపూడి రామకృష్ణ , మరియు రైతులు,ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మీడియాకు మాట్లాడుతూ డి 83 నుండి 31 ఎల్ సభ్యత్వం నుండి కమాన్ పూర్ మండలం ములకలపల్లి వరకు సుమారు 3 వేల పైచిలుకు పొలాలు పొట్ట దశలో ఉన్నాయని ప్రస్తుతం సాగునీరు అందక ఎండిపోతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం పంటలను కాపాడాలని వెంటనే సాగునీరు పంట పొలాలు కోసే వరకు విడుదల చేయాలని కోరారు.అధికారులు మరియు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## నూతన గృహ నిర్మాణంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మంజూర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ రామగిరి అక్టోబర్ 16 :** రామగిరిమండలం లొంకకేసారం గ్రామంలో నామని కనకయ్య - లక్ష్మి దంపతుల నూతన గృహ ధర్వాజ ఎత్తే కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ ఎం.డి. మంజూర్ హాజరై, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ధర్వాజ ఎత్తే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.నూతన గృహంలో కనకయ్య-లక్ష్మి దంపతులు కుటుంబసభ్యులతో కలిసి సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజల సుఖదుఃఖాల్లో పాలుపంచుకుంటూ,ప్రతి శుభకార్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే ఎం.డి. మంజూర్ భాగస్వామ్యం గ్రామస్థులను ఆకట్టుకుంది.

## క్రీడాకారిణికి ఆర్థిక ప్రోత్సాహకం



**చురకలు ప్రతినిధి మంథని, అక్టోబర్ 16 :** పాలిమెల మండలానికి చెందిన క్రీడాకారిణి కావేరి జ్యోతి నవంబర్ 2026లో జరగనున్న 2వ సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన సందర్భంగా, ఆమెను ప్రోత్సహించేందుకు ఎం ఆర్ గ్రూప్స్ తరపున డా. ఉదయ్ కిరణ్, కృష్ణ కౌశిక్ కలిసి ?10,016 (పదివేల పదహారు రూపాయలు) ఆర్థిక ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ సందర్భంగా డా. కౌటం ఉదయ్ కిరణ్, కృష్ణ కౌశిక్ మాట్లాడుతూ కావేరి జ్యోతి క్రీడారంగంలో మరిన్ని విజయాలు సాధించి, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆమె క్రీడా ప్రయాణంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని అభిలషించారు.

# ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమమే లక్ష్యం

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ డా. కావటి సతీష్ యాదవ్**




**చురకలు ప్రతినిధి మంథని, అక్టోబర్ 16 :** తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ డా. పిడమర్తి రవి ఆదేశాల మేరకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి డా. కావటి సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో మంథని మండల కమిటీని ప్రకటించారు.శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు, గౌరవం,సంక్షేమ ఫలాలు అందించడమే కమిటీ లక్ష్యమని తెలిపారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం డా. పిడమర్తి రవి నేతృత్వంలో ఏళ్లుగా పోరాడుతున్నామని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కేకే కమిటీ వేసి ఆన్లైన్ దరఖాస్తుకు జీవో జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆన్లైన్ దరఖాస్తులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉద్యమకారులంతా తమ ఫోటోలు, పేపర్ కటింగులు, ఆధారాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంథని మండల కమిటీని ఆయన ప్రకటించారు అధ్యక్షులుగా మిర్యాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శులు సాదుల శ్రీనివాస్, కోరవేన కుమార్, ఉపాధ్యక్షులు ముస్కె ఈశ్వరమ్మ, జిమ్మడ కొండయ్య, అరెల్లి సురేందర్, కార్యదర్శులు ఆకుల అరుణ్, కాసిపేట మల్లేష్,సంయుక్త కార్యదర్శులు అక్కపాక లక్ష్మి, ముత్తినేని నరేష్, ప్రచార కార్యదర్శులు కట్టికోళ్ల విజయ్, దాడి శ్రీనివాస్,కోశాధికారి చిదురాల మధుకర్ రెడ్డి,మీడియా ఇన్చార్జి ఎస్.కె. ముజీబ్, కార్యవర్గ సభ్యులు దాసరి శంకర్, తొర్రి శివ, కొండి సాగర్లను నియమించారు.

# దసరా సందర్భంగా 51శాతం ఫిట్మెంట్తో పిఆర్సి ప్రకటించాలి

**-మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, అక్టోబర్, 16 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన రెండో పి ఆర్ సి రిపోర్టు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ బట్టి విక్రమార్క లో చొరవ తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం 51% శాతం ఫిట్ మెంటోతో పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు అందరూ ఉద్యోగ సోదరులు దసరా పండుగ మరియు దీపావళి పండుగలు వారి ఇళ్లలో సంతోషముతో జరుపుకోవాలని చొరవ తీసుకోవాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శుక్రవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు ఆర్థిక శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా లకు తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా రిప్రజెంటేషన్ పంపించటం జరిగిందని ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి 2పిఆర్సి కమిషన్ చైర్మన్ శివశంకర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారికి నియమించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల లకు సంబంధించిన పిఆర్సి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తెప్పించుకొని వెంటనే దసరా పండుగ కానుకగా పి ఆర్ సి ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు 51% శాతం ఫిట్ మెంటో ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు లకు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం ప్రకటిస్తున్న అనేక రకాల సంక్షేమపథకాలను అన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రజల వద్దకు తీసుకొని వెళ్లి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి ఎంతో కృషి చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను కష్టాన్ని గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు ఎన్నికల సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అనేక రకాల సమస్యలను అన్నిటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఆ హామీని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఆ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన మూడు డిఏలు మెడికల్ బిల్స్ సలందర్ లీవ్ జిపిఎఫ్ పెండింగ్ లో ఉన్న అనేక రకాల అన్ని బిల్లులకు సంబంధించిన బడ్జెట్ కేటాయించి వెంటనే ఇచ్చిన హామీలను అన్నిటిని అమలుపరచాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు జేఏసీ ప్రతిసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ బట్టి విక్రమార్కతో మరియు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు లతో ప్రతిసారి చర్చలు జరగటం అన్నీ మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరుగుతూనే ఉంది ఐదు డి ఏ లు నుండి రెండు డిఏలు ఈ మధ్యకాలంలో జీవో జారీ చేయడం జరిగింది మిగతా సమస్యలన్నీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వద్దనే పెండింగ్లో ఉన్నాయి ఆ పెండింగ్లో ఉన్న అనేక రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ఈ హెచ్ ఎస్ హెల్త్ కార్డుల పరిమితి పది లక్షలకు పెంచాలని కార్పొరేట్ హాస్పటల్లో నగదు రహిత వైద్యం అమలు చేయాలి రాష్ట్రంలో అన్ని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో నగదు రహిత వైద్యం సేవలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు

**- యువతికి తీవ్ర గాయాలు**
**-మద్యం మత్తులో అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికుల ఆరోపణ**






**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 16 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ బైపాస్ రోడ్డులోని మూలమలుపు వద్ద స్కూటీని వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో ఓ యువతి తీవ్రంగా గాయపడింది.శుక్రవారం జరిగిన ఈ ఘటనలో గర్జనపల్లి గ్రామానికి చెందిన యువతి సిరిసిల్లలో బోరు మోటారు మరమ్మతు చేయించుకుని వెంకటాపూర్ బైపాస్ రోడ్డు మీదుగా తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.వెంకటాపూర్ మూలమలుపు వద్దకు చేరుకోగానే నారాయణపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నడుపుతున్న కారు వెనుక నుంచి వేగంగా వచ్చి స్కూటీని ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో యువతికి తలకు తీవ్ర గాయమైంది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు కారు నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నాడని ఆరోపిస్తూ అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గాయపడిన యువతిని ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు 108 అంబులెన్స్కు ఫోన్ చేసినప్పటికీ అది అందుబాటులోకి రాలేదని సమాచారం. దీంతో అక్కడే ఉన్న ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ దేవరాజు స్పందించి, ఓ బీజేపీ నాయకుడి వాహనంలో యువతిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

## మహిళా సంఘం భవన నిర్మాణానికి ఘనంగా భూమిపూజ

**-దాత డాక్టర్ శరత్ కుమార్ రెడ్డి సహకారం అభినందనీయం**



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 16 :** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి దాత డాక్టర్ పరిపాటి శరత్కుమార్ రెడ్డి సహకారంతో శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి, మహిళల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తున్న డాక్టర్ శరత్ కుమార్ రెడ్డికి సర్పంచ్ తో పాటు మహిళా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం పూర్తయితే మహిళలకు సమావేశాలు, సంఘ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఎంతో వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పరిపాటి లక్ష్మారెడ్డి,పవన్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ సంధ్య,సిసి ఆనంద్,వివోఏలు లక్ష్మి, పుష్ప, గ్రామ మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కౌన్సిల్లో మంథని మండల ఉపాధ్యాయులకు పదవులు









**చురకలు ప్రతినిధి మంథని,అక్టోబర్ 16 :** అక్టోబర్ 15, 16 తేదీలలో నల్గొండ జిల్లాలో జరిగిన పి ఆర్ టీ యూ ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మంథని మండలం నుండి ముగ్గురు ఉపాధ్యాయులు రాష్ట్ర బాధ్యులుగా శుక్రవారం ఎన్నికయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా దాసరి రఘు గౌడ్ – ఎస్ జి టీ సూరయ్యపల్లి, దీటి శ్రీనివాస్ – ఎస్ జీ టీ లక్ష్మీపూర్ లు ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కల్వల స్వామి – ఎస్ ఏ మ్యాథ్స్ , గుంజపడుగు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పి ఆర్ టీ యూ మంథని మండల అధ్యక్షులు గాధర్ల కొమురయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎగ్గెడి సురేష్ మరియు మండల కార్యవర్గ సభ్యులు ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఎన్నికైన నాయకులు పేర్కొన్నారు. వీరి ఎంపికకు కృషిచేసిన మండల అధ్యక్షులు గాధర్ల కొమురయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి ఎగ్గెడి సురేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంపీ నిధులతో హైమాస్ లైట్లు మంజూరు



**చురకలు విలేకరి, సారంగాపూర్, అక్టోబర్ 16 :** సారంగాపూర్ మండలం రంగాపేట్ ఒద్దెర కాలనీకి ఎంపీ నిధులతో హైమాస్ లైట్లు మంజూరయ్యాయి. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ నిధుల నుండి ఈ లైట్లు మంజూరు కావడంతో కాలనీ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.శుక్రవారం లైట్ల మంజూరు ప్రొసీడింగ్ కాపీని బీజేపీ జగిత్యాల ఇన్చార్జ్ డా. భోగ శ్రావణి, బూత్ అధ్యక్షుడు దండుగుల వంశీకి అందజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ హైమాస్ లైట్ల ఏర్పాటుతో రాత్రి వేళల్లో వెలుతురు మెరుగుపడుతుందని, ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి, మల్లేష్, కళ్యాణ్, అంజి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్-22 క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతుల ప్రదానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,అక్టోబర్ 16 :** కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బిజేపీ గ్రౌండ్‌లో శుక్రవారం అండర్-22 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్ మొదటి బహుమతిని స్పాన్సర్ చేయడంతోపాటు క్రీడాకారులకు మెడల్స్ అందించేందుకు సహకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువ క్రీడాకారులు తమ ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మల్యాల మహేష్ గౌడ్, వీవో వార్డు సభ్యుడు పంజా సాయిరాం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగలి రాజయ్య గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎన్హెచ్ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి




**చురకలు విలేకరి జగిత్యాల,అక్టోబర్ 16 :** తెలంగాణ ఎన్హెచ్ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. భోగ శ్రావణి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఎన్హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు ఆమె సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. 20ఏళ్లుగా సేవలందిస్తున్న ఎన్హెచ్ఎం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వారిపై పని భారాన్ని తగ్గించి, అలవెన్సులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కాసెట్టి తిరుపతి, మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, వాణిజ్య సెల్ కన్వీనర్ సిరిపురం శ్రీనివాస్, గట్టిపెల్లి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 16 :** పట్టణంలోని భీముని దుబ్బ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, మేకల నరసయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బయో మెడికల్ వ్యర్థాలను ఆరుబయట వేస్తే కఠిన చర్యలు

**-హుజూరాబాద్ పురపాలక సంఘ కమిషనర్ బి కిషన్ హెచ్చరిక**

**-ఆస్పత్రులు,మెడికల్ షాపుల యజమానులతో సమీక్షా సమావేశం**



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 16 :** హుజూరాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, మెడికల్ షాపులు మరియు మెడికల్ ల్యాబుల నుండి వెలువడే హానికరమైన బయో మెడికల్ వ్యర్థాలను ఆరుబయట గానీ, మునిసిపల్ చెత్త ట్రాక్టర్లలో గానీ వేస్తే చట్టపరమైన తీవ్ర చర్యలు ఉంటాయని హుజూరాబాద్ పురపాలక సంఘ కమిషనర్ బి కిషన్ హెచ్చరించారు. శుక్రవారం మునిసిపల్ కార్యాలయంలో ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబులు,మెడికల్ షాపుల యజమానులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కిషన్ మాట్లాడుతూ.. బయో మెడికల్ వ్యర్థాల వల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. ఆసుపత్రులు, ల్యాబుల యజమానులు తమ వ్యర్థాలను నిబంధనల ప్రకారం బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించే ఏజెన్సీలకు మాత్రమే అందించాలని స్పష్టం చేశారు. లేకుంటే వైరస్లు ప్రబలి ప్రజలకు నష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. కొందరు ఆసుపత్రుల యజమానులు సిబ్బంది మెడికల్ వేస్ట్ ను రోడ్లపై చెత్తకుండీలో వేస్తున్నారని శునకాలు, వరాహాల ద్వారా.. ఇవి అత్యంత ప్రమాదకరంగా వ్యాపిస్తాయని అన్నారు. చెత్త సేకరించే మహిళలు వ్యక్తులకు కూడా ఇది ప్రమాదకరమన్న విషయం గుర్తించాలని కోరారు. పట్టణ సుందరీకరణకు, పరిశుభ్రతకు అందరూ సహకరించాలని కోరారు. అలాగే ప్రతి ఆర్థిక సంవత్సరం క్రమం తప్పకుండా పురపాలక సంఘం నుండి ట్రేడ్ లైసెన్స్ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి వ్యర్థాలను ఇష్టారాజ్యంగా బయట పారబోస్తే 'తెలంగాణ పురపాలక పరిపాలనా చట్టం – 2019' ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ర పాపిరెడ్డి (శ్రీ మాత హాస్పిటల్), కార్యదర్శి సంగెం శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, దాసి కుమారస్వామి, దుర్గా హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాస్, వివిధ మెడికల్ షాపులు, ల్యాబుల యజమానులు పాల్గొన్నారు.

# ఇంద్రజాలికులకు కేంద్రమంత్రి సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 16 :** శుక్రవారం కరీంనగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖ్యాతిని జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఇనుమడింపజేస్తున్న ఇంద్రజాల కళాకారులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇందులో ప్రత్యేకంగా ఆర్మీ టు-2 ఏరియాలో భద్రతా విభాగంలో విధులు నిర్వహిస్తూనే మూడు దశాబ్దాలుగా ఇంద్రజాల రంగానికి విశేష సేవలు అందిస్తు ఉమ్మడి రాష్ట్రంలో ఒకే సంవత్సరం మూడు రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతులతో హ్యాట్రిక్ సాధించిన మ్యాజిక్ ప్రిన్స్, ఇంద్రజాల ప్రజ్ఞా అవార్డ్ గ్రహీత, గోల్డ్ మెడలిస్ట్ మ్యాజిక్ అలాడిన్ (మహబూబ్ అలీ) కు ఘన సన్మానం లభించింది. ఇటీవల ఖమ్మంజిల్లా కేంద్రంలోనిభక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన అప్ప 42వ మేజిక్ కన్వెన్షన్ 'మాయాబజార్-2' లో ఆయన ప్రతిష్టాత్మక 'జాదూ రత్న' అవార్డు,సన్మాన పత్రాన్ని అందుకున్నారు. అదే మాయాబజార్-2 పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన కళాకారులు తమ అసాధారణ ప్రతిభను చాటుకున్నారు, సూపర్ సీనియర్స్ విభాగంలో కరీంనగర్ కు చెందిన జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రథమ బహుమతితో పాటు గోల్డ్ మెడల్ కైవసం చేసుకోగా, గోదావరిఖని కి చెందిన మ్యాజిక్ హరి సిల్వర్ మెడల్ అందుకున్నారు, సీనియర్స్ విభాగంలో జగిత్యాలకు చెందిన కె.ఎన్.చారి ప్రథమస్థానం సాధించగా ఆయన కుమారుడు అద్వైత్ జూనియర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి అందుకున్నారు, అదేవిధంగా గోదావరిఖనికి చెందిన మ్యాజిక్‌రాజా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జాతీయ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలను తొలగించడంలో ఇంద్రజాలికులు ముఖ్య భూమిక పోషిస్తారని, ఇంద్రజాలం కేవలం వినోదానికే పరిమితం కాకుండా ప్రేక్షకుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విశిష్ట కళ అని, మూడు దశాబ్దాలుగా సేవ చేస్తూ జాదూరత్న అవార్డు సాధించిన మ్యాజిక్ అలాడిన్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ బహుమతులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యాసనవీన్‌తో పాటు జితేందర్,రవీందర్,కాంతారావు నగునూర్ సర్పంచ్ మహేందర్, జిల్లా కళాకారులు తదితరులు పాల్గొని సన్మాన గ్రహీతలను అభినందించారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 16 :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు,ప్రకృతి సౌందర్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ సింగాపురం) ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శంకర్ అన్నారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ సమావేశం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శంకర్ మాట్లాడుతూ.. పూర్వీకులు మనకు అందించిన అద్భుతమైన సంస్కృతి, సాంప్రదాయాలు ఒక విలువైన సంపద లాంటివని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి యువత, విద్యార్థులు మన సాంస్కృతిక మూలాలను మర్చిపోకుండా భావితరాల కు సగర్వంగా అందజేయాలని పిలుపు నిచ్చారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్.శశికళ మాట్లాడుతూ..మహిళలకు,యువతుల కు బతుకమ్మ పండుగ అత్యంత విశిష్టమైనదని,ఆత్మీయతకు, అనురాగానికి ఇది అద్దం పడుతుందని పేర్కొన్నారు. రంగురంగుల పూలతో ప్రకృతిని పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని చెప్పారు.

**ఆకట్టుకున్న ఆటపాటలు:** సమావేశం అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థినులు, అధ్యాపకులు వివిధ రకాల రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన మహిళలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ తెలంగాణ జానపద పాటలకు లయబద్ధంగా ఆడుతూ పాడుతూ కోలాహలం సృష్టించారు. కళాశాల ఆవరణమంతా పండుగ వాతావరణంతో, హుషారైన పాటలతో మురిసిపోయింది. ఈ వేడుకల్లో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వరరావు, హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కే. మధులత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. ఇంద్రనీల్లతో పాటు కార్యక్రమ సమన్వయకర్తలు గౌరీ పుండలిక్, సుభద్ర,సుప్రీత,సుమతి,వివిధ విభాగాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**-కోరుట్ల సీఐ కొమ్ము తిరుపతి హెచ్చరిక**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 16 :** రాబోయే దసరా పండుగ నేపథ్యంలో పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కొమ్ము తిరుపతి తెలిపారు. నూతనంగా సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన,పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్కు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ కొమ్ము తిరుపతి మాట్లాడుతూ పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.నేరప్రవృత్తిని విడనాడి సమాజంలో సాధారణ పౌరులుగా జీవించాలని సూచించారు. దసరా పండుగ సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఘర్షణలకు దిగినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రజలందరూ దసరా పండుగను ప్రశాంతంగా,సంతోషంగా జరుపుకోవాలని,పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ శ్యామ్ రాజ్తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ పంటలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**-తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 16 :** వ్యవసాయ పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో అప్రకటిత విద్యుత్ కోతలు, తీవ్రమైన లో-వోల్టేజీ సమస్యలతో పంటలు ఎండిపోతున్నాయని, తక్షణమే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కోరుట్లలో శుక్రవారం తెలంగాణ రైతు ఐక్యవేదిక నాయకులు మామిడి నారాయణరెడ్డి, గురిజెల రాజారెడ్డిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పంటలు పక్వానికి వచ్చే చివరి దశలో నీరు అందక ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తీవ్రమైన లో-వోల్టేజీ కారణంగా పొలాల్లోని విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులకు వాటి మరమ్మతు ఖర్చులు అదనపు భారంగా మారుతున్నాయని తెలిపారు. ప్రతిరోజూ విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు చేతికి వచ్చే వరకు ఎలాంటి అప్రకటిత విద్యుత్ కోతలు విధించకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. లో-వోల్టేజీ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వెంటనే అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి చివరి దశలో ఉన్న వ్యవసాయ పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని శేర్ నర్సారెడ్డి కోరారు. సమస్యను పరిష్కరించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తండ్రి స్మారకార్థం ప్లాస్టిక్ నిషేధానికి

# దాతల నాంది స్ఫూర్తిదాయకం



**-దుర్గాదేవి సేవా సమితికి 800 ల స్టీల్ ప్లేట్లు అందజేత**

**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 16 :** మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన నత్తి శేకర్, నత్తి రాము, నత్తి లక్ష్మణ్ తమ తండ్రి నత్తి లక్ష్మిరాజం స్మారకార్థం పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాఘవపేట దుర్గాదేవి సేవా సమితికి 800ల స్టీల్ ప్లేట్లను ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామంలో జరిగే ఏ శుభకార్యానికైనా ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లను ఉపయోగించకుండా స్టీల్ ప్లేట్లను వియోగించాలని సేవా సమితి సభ్యులు ముందుండి ప్లాస్టిక్ రహిత రాఘవపేట గ్రామానిగా తీర్చిదిద్దాలని దాతలు పేర్కొన్నారు. విరాళంగా అందజేసిన దాతలను పలువురు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్గా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గసాగర్ పిహెచ్సిలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**-మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉత్సాహంగా వేడుకలు**

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, అక్టోబర్ 16 :** మెట్ పల్లి మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జగ్గసాగర్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ వొంటెల వాణి రెడ్డి, డాక్టర్ శివాని రెడ్డి, ఆంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయబద్ధంగా వేడుకలను జరుపుకున్నారు.బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,ప్రకృతితో మమేకమయ్యే జీవన విధానానికి, మహిళల ఐక్యతకు ప్రతీక అన్నారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సబ్సెంటర్ వైద్య సిబ్బంది, సిహెచ్ఓ వెంకటలక్ష్మి,సూపర్వైజర్లు రమేష్, జగన్నాథం,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

# కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**-బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 16 :** బతుకమ్మ సంబరాల్లో భాగంగా శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఎంతో ప్రత్యేకమైన పండగ బతుకమ్మ పండుగ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన పేర్లతో బతుకమ్మ పండగ మహిళలు నిర్వహిస్తారని, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ కాగా ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునగ, బంతి మరియు రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఆట, పాటలతో పండుగ చేసుకోవడం నిజంగా కన్నులపండుగాగా ఉందని, ఈ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు, వాగుల వద్ద జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, జిల్లా వైద్య అధికారి సుజాత, సంబంధిత మహిళా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘోరరోడ్డు ప్రమాదం...

# కారు బైక్ ఢీ ఇద్దరు యువకుల మృతి



**-పండగ ముందు కిషన్ రావుపేటలో విషాదం**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్ అక్టోబర్ 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పారావుపేట గ్రామ రాష్ట్ర రహదారిపై శుక్రవారం ఎదురుదురుగా వస్తున్న కారు బైక్ ఢీకొన్న సంఘటనలో కిషన్ రావుపేకు చెందిన ఇద్దరుయువకులు మృతి చెందారు.పండగ ముందు ఈ సంఘటన మృతుల కుటుంబాల్లో తీవ్రవిషాదాన్ని నింపింది.కిషన్ రావుపేటకు చెందిన శాతరాజుల కొమురయ్య 40, ముల్కల్ల శ్రీనివాస్ 35, ఇద్దరు స్నేహితులు పనిమీద బైక్ పై వెల్గటూర్కు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా కప్పారావుపేట వద్ద ఎదురుగా వేగంగా వచ్చిన ఏపి11ఏఎస్ 9969 వెర్న కారు ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనదారులకు బలమైన గాయాలు కాగా కొమురయ్య అక్కడికక్కడే మృతిచెందగా శ్రీనివాస్ ను అంబులెన్సులో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెల్పింది కొమురయ్యకు భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.బ్రతుకమ్మ,దసరా పండుగ ముందు ఒకే గ్రామానికి చెందిన స్నేహితులు ఇద్దరు మృతిచెందడంతో వారి కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

